
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం/ఫిబ్రవరి/4/2023
https://vijayamdaily.com





- పొంగులేటికి కాంగ్రెస్ ఆహ్వానం
- మాజీ ఎంపీతో సీఎల్పీ రహస్య చర్చలు..?
- పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎల్పీనేత భట్టి
- కలిసి పనిచేద్దామని, బీఆర్ఎస్‌కు దెబ్బకొడదామని చెప్పిన వెంకట్ రెడ్డి..?
- పొంగులేటి చేరిక విషయాన్ని భట్టికి అప్పజెప్పిన అధిష్టానం
- స్పష్టం చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- అతి త్వరలో చేరికలుంటాయన్న కాంగ్రెస్ నేత వీహెచ్
- పొంగులేటి నీ దారేటు...? పార్ట్ -2

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మిగతా 2లో..





# రా.. రమ్మని..
# రారా..రమ్మని

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీలో చేరిక నిలిచిపోయినట్లేనా..? బీజేపీ అగ్రనేత అమిత్ షాతో బేటి ఇక లేనట్లేనా..? ఆయన వర్గీయులు, అభిమానులు, కార్యకర్తలు కాంగ్రెస్ కు వెళ్లమని ఒత్తిడి చేస్తుంటే తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు అడుగులేస్తున్నారా..? లేదంటే కొంత సమయం తీసుకుని నచ్చజెప్పే ప్రయత్నంలో ఉన్నారా..? ఆయన పునరాలోచనలో పడ్డాడా..? కాంగ్రెస్ వైపు ఆలోచిస్తున్నారా..? సీఎల్పీ నేత భట్టితో రహస్యంగా చర్చలు జరుపుతున్నారా..? కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆహ్వానం అందిందా..? అంటే నిజమేనంటున్నారు రాజకీయ విశ్లేషకులు, ఆయన వర్గీయులు. ఇప్పటికే బీజేపీ అగ్రనేత అమిత్ షాతో బేటి కావాల్సిన పొంగులేటి కావాలనే ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తోంది.. కొంత సమయం తీసుకుందామని ఆలోచిస్తున్న పొంగులేటి, కాంగ్రెస్ నేతలతో చర్చిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ కేంద్రంగా జరిగిన చర్చలు సఫలమైయ్యాయా..? విఫలమైయ్యాయో 'విజయం' ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం మీ కోసం..

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర
# కీలకమైనది

- సీసీ కెమెరా ఉంటే పోలీస్ స్టేషన్ ఉన్నట్లే
- కారేపల్లిలో సర్కిల్ కార్యాలయంను ప్రారంభం
- దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత
- పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్



**కారేపల్లి ఫిబ్రవరి3 (విజయం న్యూస్):** సీసీకెమెరా ఉంటే ఆప్రాంతంలో నేరాలు అదుపు ఉంటాయని ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం సింగరేణి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, సీసీ కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ అరిఫ్ అలీఖాన్ అధ్యక్షతన జరిగిన గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ దేశంఉన్న సీసీ కెమేరాలలో తెలంగాణ రాష్ట్రంలోనే 65 శాతం ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో అధికంగా సీసీ కెమెరాలు ఉన్నాయని తెలిపారు. కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు, నేరస్తుల గుర్తింపు సులభతరం అవుతుందన్నారు. సీసీ కెమెరా ఉంటే పోలీస్ స్టేషన్ ఉన్నట్లే అని

మిగతా 2లో..



# వైద్యకళాశాలను పరిశీలించిన కలెక్టర్

- ఖమ్మం జిల్లా వైద్యకళాశాల ఏర్పాటుకు సదుపాయల పరిశీలన
- పరిశీలించిన వైద్యకళశాల ప్రిన్సిపాల్, కలెక్టర్
- పాత కలెక్టరేట్లోని శాఖల తరలింపు







## తెలంగాణ స్ఫూర్తితో
# ఉద్యమిస్తాం

- కేంద్రాన్ని వదిలే ప్రసక్తే లేదు
- అదానీ అంశంపై పార్లమెంట్లో చర్చించాల్సిందే!
- చర్చ అంటే ఎందుకంత భయం?
- నిజాలు బయటకు వస్తాయనే భయమా?
- దేశ ప్రజలకు కేంద్రం సమాధానం చెప్పాలి.
- జేపీసీ లేదా సిట్టింగ్ జడ్జితో విచారించాలి.
- అదానీ అంశంపై ఉభయ సభల్లో విపక్షాల ఆందోళన
- బీఆర్ఎస్ లోక్ సభ నామ నాగేశ్వరరావు డిమాండ్

# తెలంగాణ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

ఖమ్మం ఫిబ్రవరి 3(విజయం న్యూస్): అదానీ గ్రూపు నిర్వాకం గురించి పార్లమెంటులో చర్చింత వరకూ ఉభయ సభల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిస్తామని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. హిండెన్ బర్గ్ నివేదికపై సమగ్ర విచారణ జరిపేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ని ఏర్పాటు చేయడం లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించేంత వరకూ విశ్రమించమని నామ స్పష్టం చేశారు. చర్చకు కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం కూడా విపక్షాలతో కలసి ఉభయ సభల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేసినా కేంద్రం స్పందించలేదని తెలిపారు. ఈ అంశంపై శుక్రవారం కూడా లోక్ సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇచ్చామని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ మళ్లీ మళ్లీ నోటీసులు ఇస్తామన్నారు. ఈ అంశంపై వెంటనే కేంద్రం స్పందించి, పార్లమెంట్లో చర్చ జరిపి, దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు విపక్ష ఎంపీలంతా కలసి వస్తున్నారని, అంతా కలిసి, కేంద్రంపై పోరాడుతున్నామని చెప్పారు. తమ కష్టార్జితాన్ని ఎల్ఐసీ , బ్యాంకుల్లో దాచుకున్న కోట్లాది మంది ప్రజలు, పేదలు భయాందోళన చెందుతున్నారని అన్నారు. దేశ ప్రతిష్టను దిగజార్చి, ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిన అదానీ నిర్వాకంపై సమగ్ర దర్యాప్తు చేసి, ప్రజలకు న్యాయం చేసేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని నామ వెల్లడించారు. కేంద్రానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ అంశంపై సత్వరమే పార్లమెంట్ లో చర్చించాలని కోరారు. పేద,ప్రజలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై ముందుగా స్పందిదాల్సిన కేంద్రమే వెనక్కిపోతే ఎలా
అని ప్రశ్నించారు. ఇది కరెక్ట్ కాదన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ అన్ని విపక్ష పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇంతకంటే పెద్ద అంశమేది లేదన్నారు. ప్రజల్ని, పేదలను దృష్టిలో ఉంచుకుని,ఇప్పటికైనా కేంద్రం వెంటనే స్పందించి, పార్లమెంట్లో ఈ అంశంపై చర్చకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద సమస్య పట్ల కేంద్రం మౌనంగా ఉంటూ వెనక్కిపోతుందంటే అదానీకి సహకరిస్తున్నారు కాబట్టే చర్చకు ముందుకు రావడం లేదని అన్నారు. ఈ అంశంపై నిజా నిజాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని నామ పేర్కొన్నారు

# వైద్యకళాశాలను పరిశీలించిన కలెక్టర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ఏర్పాటుకు భవనాలు, సదుపాయాలకల్పనకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, రాజేశ్వరరావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పాత కలెక్టరేట్లోని శాఖల కార్యాలయాలు తరలింపు, మిగిలిన శాఖలు పూర్తిస్థాయిలో ఖాళీ, ఈ వి ఎం గోడౌన్ వద్ద వైద్య కళాశాల పనుల ప్రారంభం విసి హాల్, ప్రజ్ఞ సమావేశ మందిరం, రికార్డు రూమ్, సివిల్ సప్లయి భవనం, ఇవిఎం గోడౌన్, రోడ్లు భవనాల శాఖ కార్యాలయాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మంజూరయిన వైద్య కళాశాల ప్రస్తుత కలెక్టరేట్, ఆర్ అండ్ బి కార్యాలయాల స్థానంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ పనులకు రూ. 68 కోట్లు, రూ.98 కోట్లు భవనాలు సదుపాయాలకల్పనకు మొత్తంగా రూ. 166 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. హాస్టల్ కొరకు బాలుర, బాలికలకు విడివిడిగా భవనాలు గుర్తించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతుల ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఉన్న భవనాలకు అవసరమైన మార్పులు చేసుకొని ఉపయోగం లోకి తేవాలని అన్నారు. ఖాళీ ప్రదేశాలలో భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. కాలేజి కౌన్సిల్ హాల్, ప్రిన్సిపాల్ చాంబర్, ఆకాడమిక్ సెక్షన్, హిస్తాలజి ల్యాబ్, లెక్చర్ హాల్ తదితరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రమాణాల మేరకు తరగతి గదులు, ల్యాబ్ తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, టీఎస్ ఎంఎస్ఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇఇ శ్యాంప్రసాద్ , కలెక్టరేట్ ఎ .ఓ మదన్ గోపాల్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర

# కీలకమైనది

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి మండలంలో చైతన్యం పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో సైతం సీసీ కెమెరాల ఏర్పాటు ముందుకు వస్తున్నారన్నారు. నేను సైతం, ఫ్రెండ్లీ పోలీసింగ్ లో ప్రజలను భాగస్వామ్యం చేసి సీసీ కెమేరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ దొంగతనం చేసినా దొరికిపోవటం ఖాయమనే స్థితి రాబోతుందన్నారు. ప్రజాసేవ చేయటానికి మంచి వాతానరణం ఉన్న కార్యాస్థలం అవసరమన్నారు. పోలీస్ స్టేషన్ పైన ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని అన్ని హంగులతో అనతి కాలంలో దాతల సహకారంతో పోలీస్ క్వార్టర్లో ప్రారంభించటంపై సీఐ అరిఫ్ అలీఖాన్‌ను అభినందించారు.

దివ్యాంగునికి ట్రైసైకిల్ అందజేత

చేతన ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ అంధజేసిన ట్రైసైకిల్‌ను సీపీ విష్ణు ఎస్ వారియర్ దివ్యాంగుడు పోలంపల్లికి చెందిన భూపతికి అందజేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, సమాజ సేవకార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్న ఎస్సై పుష్పాల రామారావు, స్వచంధ సంస్థలను కొనియాడారు. అంతకు ముందు సర్కిల్ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ జీ. బస్వారెడ్డి, ఎంపీపీ మాలోత్ శకుంతల, కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు, కిరణ్,చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, టీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.




# రా..రామన్న..రారా..రమ్మని

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు పొంగులేటి చుట్టు తిరుగుతున్నాయి.. జనవరి 1న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ అధినేతపై విమ్మర్శలు చేశారు. పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. నాతో పాటు నా పక్కన ఉన్నవారందరు పోటీ చేస్తారని, అందరు సహాకరించాలని కోరారు. దీంతో పొంగులేటి వర్గీయులు, అనుచరులందరు పార్టీని వీడారు. పొంగులేటి తో సహా అందరు ప్లెక్సిల్లో సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటోలను తొలగించారు. గులాబీ కలర్ ను వదిలేసి ఇతర కలర్స్ లో ప్లెక్సిలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ రోజుతో వర్గపోరు షూరు అయ్యింది. బీఆర్ఎస్ పార్టీని వదిలేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైయ్యాడు.

**జనవరి 18న అమిత్ షాతో బేటి ఏమైంది..?**

బీఆర్ ఎస్ పార్టీ ని వీడిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జనవరి 18న అమిత్ షాతో బేటిఅవుతారని ప్రచారం జరిగింది. అనంతరం బీజేపీ పార్టీలో చేరుతారని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులు, ప్రజలు, రాజకీయ నాయకులు భావించారు. కానీ అర్థాంతరంగా అమిత్ షాతో బేటి రద్దు అయ్యింది. ఎందుకు రద్దు అయ్యిందో తెలియదు..? అసలు అపాయిట్ మెంట్ ఉందా..? లేదా..? తెలియదు..? అది ప్రచారమే అని కొంత మంది, కచ్చితంగా అపాయింట్ మెంట్ ఇచ్చారని కొంతమంది చెబుతున్నారు. మొత్తానికి ఆయనకు కలిసే అవకాశం వచ్చిందో..? రాలేదో..? తెలియదు కానీ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా బీజేపీలోకి పోవాలని నిర్ణయించుకున్నారు. ఈనెలాఖరు నాటికి చేరిక ఉంటుందని ఆయన వర్గీయులతో చెప్పిన పొంగులేటి అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకున్నారు. ఢిల్లీకి వెళ్లేందుకు ప్రత్యేకంగా విమాన వివరాలను కూడా తెలుసుకున్నట్లు సమాచారం. సుమారు 20మందితో ఢిల్లీకి వెళ్లి, అక్కడ ఢిల్లీ పెద్దలు అమిత్ షా, నడ్డాను కలిసిన అనంతరం వీలుంటే ప్రధానితో బేటి అవ్వాలని నిర్ణయించుకున్నారు. కానీ ఉన్నఫలంగా ఆయన బేజేపీ నేతలతో కలిసే అంశాన్ని విరమించుకున్నారు. అయితే ఇప్పటికి ఆయన బీజేపీకి వెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు.

**కాంగ్రెస్ వైపు అడుగులు..?**

బీఆర్ఎస్ పార్టీ అవిర్భవం అనంతరం తెలంగాణ రాష్ట్రంలో మరింతగా చేరికులుంటాయని ఆ పార్టీ నేతలు చెప్పినప్పటికి అందుకు బిన్నమైన ఫలితాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.. అనుచరులు, వర్గీయులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధికంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నప్పటికి ఆయన బీజేపీ పార్టీలోకి వెళ్తుంటే మాత్రం ఆపేందుకు ఎక్కువ మంది ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. బీజేపీ పార్టీలోకి వెళ్లేందుకు పిక్స్ అయిన పొంగులేటికి ఆయన వర్గీయులు, నాయకులు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు, ప్రజలు కోరుతున్నారు. జనవరి 1 నుంచి ఇప్పటి వరకు వందలాధి మందితో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఒక్కోక్కర్ని అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్న పొంగులేటి పినపాక, ఇల్లందు, వైరా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తలు, అభిమానుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్నారు. అయితే ఎక్కడ సమావేశాలు నిర్వహించిన, ఎవరితో మాట్లాడిన అందులో 80శాతం మంది కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని పొంగులేటికి సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా పొంగులేటికి ప్రధాన అనుచరులైన మట్టా దయానంద్, అధినారాయణ లాంటి వారు సైతం కాంగ్రెస్ కు వెళ్తేనే బాగుంటుందని, బీజేపీలోకి వెళ్తే మేము మీతో రాలేమని చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో పునారలోచనలో పడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీలో చేరికల విషయాన్ని నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది.

**రా..రామ్మని**

బీఆర్ఎస్ పార్టీకి దూరమైన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ 'చేయి'తనందించేందుకు సిద్దమైంది. అందుకు గాను ఏఐసీసీ నుంచి గల్లి వరకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం పలుకుతోంది. ఇప్పటికే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రెస్ మీట్ లో నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ లోకి అహ్వానిస్తున్నామని ప్రకటించారు. కలిసి పనిచేసి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్దామని కోరారు. మరసటి రోజున ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ లోకి రావాలని కోరారు. అంతటితోనే పూర్తి కాక పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి అహ్వానించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, అందులో అనుమానపడాల్సిన అవసరం లేదు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే కలిసి పనిచేసేందుకు, ఆయనకు గౌవరం నిలిచే పదవిని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందున్నదని తెలిపారు. ఇక మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంత్ రావు పొంగులేటి కాంగ్రెస్ బిడ్డా, తిరిగి పుట్టింటికి రావడం ఖాయమంటూ ప్రకటించారు. అలాగే నల్గొండ ఎంపీ కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి కూడా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇలా ముకుమ్మడిగా పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని పిలవడం ఆశ్చర్యకరంగా ఉంది.

**భట్టితో రహస్య చర్చలు..?**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చే బాధ్యతలను ఏఐసీసీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అప్పగించారు. నచ్చజెప్పి, మాటిచ్చి ఆయన్ను పార్టిలోకి తీసుకరావాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పోన్ ద్వారా సీఎల్పీ నేత భట్టికి బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవం రోజున స్వయంగా చెప్పారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ ఆయన ద్వారా మరింత బలపడుతుంది. అందుకే ఏఐసీసీ కూడా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. అయితే ఆయన బాధ్యతలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అప్పగించాము. ఆయన మాట్లాడుతున్నారని బహిరంగంగానే ప్రకటించారు. అయితే ఈ విషయంపై విజయం ప్రతినిధి ఆరా తీయగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నేరుగా కాకుండా పోన్లో సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ఆయనతో చర్చలు జరిగినట్లుగా విశ్వసనీయ సమాచారం అందుతుంది. కుర్చోని మాట్లాడేందుకు సిద్దంగా ఉన్నామని భట్టి విక్రమార్క, పొంగులేటితో చెప్పినట్లుగా సమాచారం. కావాల్సిన అంశాలపై చర్చించేందుకు సిద్దంగా ఉన్నామని, అవసరమైతే రాహుల్ గాంధీతో బేటికి అవకాశం కల్పిస్తామని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొంత సమయం కావాలని కోరినట్లుగా తెలుస్తోంది. ఇక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే..?

# విరబూసిన స్వర్ణకమలం విశ్వనాధం : నామ

## కళా తపస్వీ విశ్వనాధం మృతికి ఎంపీ నామ సంతాపం
## చిత్ర పరిశ్రమ పెద్ద దిక్కును కోల్పోయింది : నామ



ఖమ్మం, ఫిబ్రవరి 3 : కళాతపస్వి, దర్శక దిగ్గజం, కే.విశ్వనాథ్ మృతిపట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటన లో విచారం వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. భారత చలన చిత్ర పరిశ్రమలో విరబూసిన స్వర్ణకమలం కె. విశ్వనాధం అని కొనియాడారు. సామాజిక స్పృహ ఉన్న గొప్ప వ్యక్తి అన్నారు. తన చిత్రాలు ద్వారా ప్రజల్ని ఎంతో చైతన్యవంతం చేశారని అన్నారు. సృజనాత్మక దర్శకునిగానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఒక పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. ఆయన రూపొందించిన ప్రతి సినిమా ఒక అద్భుతమైన కళా ఖండమని అన్నారు. కళా తపస్విగా పేరు గాంచిన ఆయన తెలుగు సినిమా స్థాయిని పెంచి, మన ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారని అన్నారు.. సౌండ్ రికార్డిస్ట్ గా సినీ ప్రస్థానం ఆరంభించిన విశ్వనాధం భాషా, సంస్కృతికి, కళలు, సంప్రదాయాలకు పెద్ద పీట వేసి, సందేశాత్మక చిత్రాలు తీసి, ఆదర్శంగా నిలిచారని అన్నారు. తెలుగు సినిమాను ఖండంతరాలు వ్యాపింప జేసిన వారిలో విశ్వనాధం గారిది మహోన్నతమైన స్థానమని చెప్పారు. కళా ఖండాలకు చిరునామా విశ్వనాధం అన్నారు. శంకరాభరణం, సాగర సంగమం వంటి అపురూప చిత్రాలను సమాజానికి అందించిన ఆయన లేని లోటు తీరనిదని తెలిపారు.తెలుగుదనాన్ని సమున్నతంగా నిలబెట్టారని తెలిపారు. ఆయన తీసిన ఒక్కో సినిమా తెలుగు సినిమా కీర్తిని దశ దిశలా చాటిందన్నారు. తెలుగు సినిమాకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన మహానుబావుడని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యుకు, అభిమానులకు ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఖమ్మం టౌన్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన పీవీ.గణేష్



(ఖమ్మం-విజయంన్యూస్)
ఖమ్మం టౌన్ ఏసీపీగా పీవీ. గణేష్ ఖమ్మం ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు.ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆనంతరం అడిషనల్ డీసీపీ లా%ద%ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నూతన తహసీల్దార్ గా ఎంఏ రాజు బాధ్యతలు స్వీకరణ



అశ్వాపురం, ఫిబ్రవరి 3, (విజయం న్యూస్) నూతన తహసిల్దారుగా శుక్రవారం ఎంఏ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎంఏ రాజును శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వరరావు, కొర్లకుంట రాంబాబు మల్లాది శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జెండా ఏదైనా ఏజెండా ఒక్కటే...!

## -ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నిల్చొబోయే మన అభ్యర్థులందరినీ గెలిపించుకోవడమే లక్ష్యం
## -ఇల్లందు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి






(ఇల్లందు-విజయం న్యూస్) :
జెండా ఏదైనా ఏజెండా ఒక్కటేనని... రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి శీనన్న సైన్యంగా పోటిచేసే పదిమంది అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యమని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలంలోని నెహ్రు సెంటర్లో పొంగులేటి శీనన్న, కోరం కనకయ్యల క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయగా దానిని శుక్రవారం పొంగులేటి ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని ఇల్లందులో ప్రారంభించడం జరిగిందన్నారు. కోరం కనకన్న నేతృత్వంలో ఈ క్యాంపు కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడున్న సిబ్బంది ఇల్లందు నియోజకవర్గ ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు అవుతాయని ఈ సందర్భంగా వివరించారు. ఇల్లందు నియోజకవర్గ పర్యటనలో భాగంగా గార్ల మండలం, టేకులపల్లి మండలం, ఇల్లందు మండలం, ఇల్లందు పట్టణాల్లో పొంగులేటి పర్యటించారు. గార్ల మండలంలోని మర్రి గూడెంలో వేట వెంకటేశ్వరస్వామిని గుడిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. పీక్ల తండాలో ఆర్మీ జవాన్ భూక్యా రమేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా మూడ్ తండా , గార్ల, ఇల్లందు మండలంలోని రేపల్లెవాడ, ఇల్లందు పట్టణం, టేకులపల్లి మండలంలోని బోడ్, 9వ మైల్ తండాల్లో పొంగులేటి పర్యటించారు. ఆయా కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# సురేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం.

అశ్వాపురం, ఫిబ్రవరి 3, (విజయం న్యూస్)
మండల తహశీల్దార్ గా విధులు నిర్వవర్తిస్తూ ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయిన తహసిల్దార్ వంకాయల సురేష్ కుమార్ దంపతులను శుక్రవారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు స్వరాజ్యరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ దంపతులకు పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వర రావు మాట్లాడుతూ తహసిల్దార్ సురేష్ కుమార్ మండలంలో బాధ్యతలు చేపట్టిన నుండి ఇప్పటివరకు మండల ప్రజల మనన్నలు పొందుతూ, వివాద రహితుడిగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని అన్నారు. కరోనా కష్టకాలంలో, మండలంలో గోదావరి వరదల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులకు అండగా నిలిచి రాష్ట్ర గవర్నర్ తమిళసై చేత ప్రశంసలు అందుకున్నారని అన్నారు. వారు ఉద్యోగ రీత్యా ఎక్కడ ఉన్నా మంచి పేరు ప్రఖ్యాతులు దక్కించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుగ్గల సర్వేశ్వరరావు,రేపాక సత్యనారాయణ, సాయి, లక్ష్మీనారాయణ, జీఎస్ రావు, టీవీఎల్ నర్సయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గం లో బిజెపి దే విజయం

(నేలకొండపల్లి/కూసుమంచి-విజయం న్యూస్)
నేలకొండపల్లి వాసవి భవన్ నందు మండల అధ్యక్షులు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడం ఖాయమని దానికోసం సంస్థాగతంగా అన్ని గ్రామాల్లో కమిటీలు పూర్తిస్థాయిలో వేయాలని సంస్థగతంగా బలోపేతం అయితేనే పాలేరు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురుతుందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్లో 20 లక్షల కోట్ల రూపాయలతో అధిక ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో పంచాయతీలకు వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని దాన్ని రాష్ట్రప్రభుత్వం అక్రమ మార్గంలో వాడుకుంటుందని ఈ అక్రమ పాలనకు కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నె కృష్ణారావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ భువనాసి దుర్గారావు కోటి హనుమంతరావు, మేగడ గోపి, నున్న వెంకయ్య, సూరపెల్లి జ్ఞాన రత్నం, కాలింగ్ వెంకటేశ్వర్లు,, వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు



# సీఎం కేసీఆర్ అబద్దాల కోరు

**అర్జెంట్ గా కవితను అరెస్టు చేయాలి**
**అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు అడుతున్న బీఆర్ఎస్ నేతలు**
**కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్**
**విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ రవీంద్రనాయక్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సీఎం కేసీఆర్ అబద్దాల కోరు అని, ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్దమేనని, ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామిలను తుంగలో తొక్కి అబద్దాలతో పరిపాలన చేస్తున్నారని మాజీ ఎంపీ రవీంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ యంపి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ మన టార్గెట్ ముఖ్యమంత్రి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ నుంచి తరిమేయడమేనని అన్నారు. తెలంగాణలో రూ. 20 లక్షల కోట్ల అవినీతి జరిగిందని, రూ.20 కోట్ల బడ్జెట్ ని ఇష్టా రీతిగా ఖర్చు పెడుతున్నారని, బడ్జెట్ మీద వైట్ పేపర్ విడుదల చేయాల్సి ఉందని అన్నారు. అవినీతి అక్రమాల విషయంలో కేసీఆర్ కుటుంబం అవినీతిలో ఇరుక్కపోయిందని ఆరోపించారు. ఈటెల విషయంలో ఎవడో దారిన బోయే దానయ్య ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి మంత్రి పదవి ఊడపీకిన సీఎం కేసీఆర్, ఇప్పుడు లిక్కర్ స్కామ్ లో ఇరుకున్న తన కూతురు కవిత మీద ఇంత వరకు నోరు మెదపలేదేందుకని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ లో దేశంలో ఎవరు చేయనంత స్కామ్ చేసిన కవితని వెంటనే పదవి నుండి తొలగించాలని,అరెస్టు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. మహిళా రాష్ట్రపతిని అవమాన పరిచిన సీఎం కేసీఆర్, గవర్నర్ ను తన విధులు నిర్వహించకుండ అడ్డు పడుతున్నాడని ఆరోపించారు. జగిత్యాల ఛైర్మెన్ ఓబిసి మహిళ మీ సేవలు చాలు అని రాజీనామా చేసిందని, బహిరంగంగానే దోరల పాలన, దౌర్జన్యపాలనకు నమస్కారం అంటూ కన్నీరుమున్నీరైన సంగతి తెలిసిందేనన్నారు. మహిళల మీద అనేక ఆకృత్యాలు తెలంగాణలో జరుగుతున్నాయని గుర్తు చేశారు. హాస్టల్స్ లో పురుగులన్నం తింటున్న విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. దళితులకు ముడేకరాల భూమి ఇస్తానని ఇప్పుడు పది లక్షలతో చేతులు దులుపుకున్నాడని, సబ్ ప్లాన్ నిధులను మళ్ళించాడని ఆరోపించారు. మిషన్ కాకతీయ.. కమిషన్ కాకతీయ ఆంధ్ర కాంట్రాక్టర్ లకు ఇచ్చిండని, తాగుబోతు నాయకత్వం లో నేను పనిచేయడం తప్పైందన్నారు. కేసీఆర్ పాలనకు నిప్పు రాజుకుందని, 8000 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. 4000 గవర్నమెంట్ స్కూల్ లను మూసి వేసిన సీఎం కేసీఆర్, తన కుటుంబాన్ని బంగారు కుటుంబం చేసుకుంటుండని ఆరోపించారు.

**పువ్వాడ, బీజేపీ అధ్యక్షుడిపై వ్యగ్యస్త్రం మంచిపద్ధతి కాదు: గల్లా సత్యనారాయణ**

రాష్ట్ర మంత్రిగా ఉన్న పువ్వాడ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పట్ల వ్యంగ్యంగా మాట్లాడటం కరెక్ట్ కాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. బండి సంజయ్ ను కరెంట్ ప్లగ్ లో వెలు పెట్టి చూడండి అని అనడం సరైంది కాదన్నారు. రైతులకు పంటలు పండాలంటే త్రీ ఫేజ్ కరెంట్ ఉండాలి.. కానీ అతనికి వ్యవసాయం పట్ల అవగాహన లేక అట్లా మాట్లాడిండని ఆరోపించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా దోరేపల్లి శ్వేత ను నియమించారని, అక్కడ పువ్వాడ అజయ్ రెండు కులాల మధ్య పంచాయతీ పెట్టాడని అన్నారు. ఒక కులం వాళ్ళు అందరూ కలిసి అడిగారు అని ఇంకొక కులాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరైంది కాదన్నారు. దానిని కుల పంచాయతీగా మార్చిన మంత్రి పువ్వాడ, ఖమ్మం ను అభివృద్ది చేయలేదన్నారు. అందుకే కులాల పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ముత్యాలమ్మ సెంటర్ లో ఒక శిలువ గుర్తు పెట్టి మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడుఒక మతాన్ని పదే పదే రెచ్చగొట్టడం కరెక్ట్ కాదని, మీరు పేరు పక్కన ఖాన్ పెట్టుకున్నంత మాత్రాన మిమ్మల్ని వారు నమ్మరు, వీధి వ్యాపార సముదాయం అని చెప్పి హిందూ ముస్లింల మధ్య గొడవపెట్టాలని చూశారని అన్నారు.ఖమ్మంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో 8,500 కోట్ల రూపాయలతో నేషనల్ హైవేస్ రోడ్స్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం-సూర్యాపేట్,ఖమ్మం-కోదాడ,ఖమ్మం-దేవరపల్లి, ఖమ్మం-కొరివి,నాగపూర్ అమరావతి హైవే ఖమ్మం మీదుగా వెళుతుందని అన్నారు. ఖమ్మంలో ఉన్న సెంట్రల్ లైటింగ్ సెంట్రల్ డివైడ్లు.. పార్కులు ఇవి కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే వచ్చాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మంలో ఎక్కడ కూడా మత విద్వేషాలు తీసుకురావడానికి సుముఖంగా లేదన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా ప్రయాజ్ నినాదంతో ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ ముందుకు పోతుందన్నారు. ఖమ్మం నుండి అజయ్ ను ఓడించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పువ్వాడకు తెలిసిందని యద్దేవా చేశారు.

# ఇది కార్పొరేట్ల బడ్జెట్

**- పేదలను పట్టించుకోని ప్రభుత్వం**
**- విలేకర్ల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**

(ఖమ్మం-విజయంన్యూస్)

కేంద్ర బడ్జెట్ మొత్తం పక్క రాజకీయ జిమ్మకి తప్ప ఏమి లేదని, ఆర్భాటం తప్ప కేంద్ర బడ్జెట్ ఏమి లేదని,అంతా డొల్లతనం మాత్రమే నని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. దేశం దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల గురించి బడ్జెట్లో ఒక్క మాట కూడా లేదని, నిజాన్ని దాచి అందమైన చిత్రాన్ని చూపేందుకు ఆర్థిక సర్వే ప్రయత్నించిందని విమర్శించారు. నిరుద్యోగం, ఆరోగ్యం , విద్య తదితర ముఖ్యమైన సమస్యలను బడ్జెట్ పుట్టించు కోనలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో శక్తినిస్తుందని కేంద్రం చెబుతున్నదని, మరి ఆర్థిక వృద్ధిరేటు 6.5% శాతానికే పరిమిత మవుతుందని ఆర్థిక సర్వే ఎందుకు అంచనా వేసింది? గత ఆర్థిక సంవత్సరంలో మ్యానుఫ్యాక్చరింగ్ రంగం వృద్ధిలేటి 9.9% నుంచి 1.6% పడిపోయిందని, ఏకభిగిన నాలుగేండ్ల ఆర్థికవృద్ధి తగ్గటం స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని తెలిపారు.ఆహార సబ్సిడీని 29 శాతానికి తగ్గించారని, మధ్యాహ్న భోజనానికి నిధులు 9.4శాతం తగ్గాయని, పౌష్టికాహార పథాకాలకు ఏకంగా 38 శాతం తగ్గాయని విమర్శించారు.

బడ్జెట్లో అణగారిన వర్గాలైన దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళల సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూసి ఆర్థిక విశ్లేషకులు పెదవిలుస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. నీతి ఆయోగ్ మార్గదర్శక ప్రకారం షెడ్యూల్ కులాలు , షెడ్యూల్ తెగలు సంక్షేమానికి జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు తప్పనిసరి అని ఈ బడ్జెట్ లో అలా జరగలేదని అన్నారు.దివ్యాంగులపైన కేంద్రం వివక్ష చూపిందని, మైనారిటీలకైతే బడ్జెట్ లో గత ఏడాది కంటే ఏకంగా 33 శాతం నిధులను తగ్గించదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి,బోంతు రాంబాబు,వై.విక్రమ్, చింతల చేర్వు కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం,బండి రమేష్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నాం




## సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

**-ఎల్‌హెచ్‌పీఎస్ డిమాండ్**



**కారేపల్లి ఫిబ్రవరి3 (విజయం న్యూస్):**

లంబాడాల ఆరాధ్యద్వైవం సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి ఘనంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నంగారభేరి జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు మత్రునాయక్, గుగులోత్ ప్రసాద్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి శుక్రవారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జయంతి వేడుకలకు జిల్లాకు రూ. 5 కోట్లు కేటాయించాలని, ఫిబ్రవరి 15వ తేదిన సెలవు దినంగా ప్రకటించాలని, కొత్తగా నిర్మిస్తున్న సచివాలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పెట్టాలని కోరారు. ఫిబ్రవరి 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు విజయబాయి, కారేపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్‌నాయక్, నాయకులు అజ్మీర కిశోర్, బానోత్ వీరు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఏసిపి ఎన్ వెంకటేష్ ను సన్మానించిన కమిషనర్ సుజాత ఛైర్మన్ మహేష్

**సత్తుపల్లి విజయం న్యూస్**



సత్తుపల్లి ఏసిపి గా పనిచేసి బదిలీపై పాల్వంచ డీఎస్పీగా వెళుతున్న ఎన్ వెంకటేష్ ను సత్తుపల్లి కమిషనర్ సుజాత మరియు ఛైర్పర్సన్. కూసంపూడి మహేష్ లు మర్యాదపూర్వకము కలిసి శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో తాము చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ నగర్ గ్రామంలో కంటి వెలుగు

**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ, సర్పంచ్ కిరణ్ బాబు.**

తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు అధ్యక్షతన శుక్రవారం ఉదయం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని బృహత్తర కార్యక్రమం కంటి వెలుగనీ మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మమైన ఈ కంటి వెలుగు ప్రాజెక్టుని చేపట్టిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అంతేకాకుండా ఆయన ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం ప్రజా ప్రయోజకాలేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, ఎంపీడీవో రవీంద్రారెడ్డి వైద్యాధికారి రత్న మనోహర్,భాస్కర రావు, హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉద్రిక్తతల నడుమ కారేపల్లిలో అక్రమణల తొలగింపు

## అడ్డుతగిలిన చిరువ్యాపారులు

## అధికారులు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని అగ్రహం

**కారేపల్లి ఫిబ్రవరి3 (విజయం న్యూస్):**
కారేపల్లిలో రోడ్డు అక్రమణ తొలగింపును శుక్రవారం పంచాయితీ కార్యదర్శి యాక లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది చేపట్టారు. ఆర్అండ్‌బీ రోడ్ పైన వ్యాపారాలను సాగిస్తున్నారని వాటిని తొలగించే పనిని బస్టాండ్ సెంటర్‌లో జీపీ సిబ్బంది చేపట్టటంతో ఉద్రిక్తతలకు దారితీసింది. కూరగాయల వ్యాపారం సాగిస్తున్న చిరువ్యాపారుల ట్రేలు, కూరగాయలను ఎత్తి ట్రాక్టర్‌లో వేస్తుండటంతో అగ్రహించిన వ్యాపారులు అధికారులతో వాగ్వివాదంకు దిగారు. అక్రమణ తొలగింపు అంటూ అధికారులు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కాని, ఆర్అండ్‌బీ కాని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఒక వైపు నుండి తొలగింపులు చేపట్టాల్సి ఉండగా బస్టాండ్ సెంటర్‌కు వచ్చి షాపులను కూల్చి వేయటం ఏమిటని చిన్నవ్యాపారస్తులు అగ్రహం వ్యక్తంచేశారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని వ్యాపారులు పంచాయతీ ట్రాక్టర్‌కు అడ్డుగా పడుకోని నిరసన తెలిపారు. గతంలో అక్రమణాలను కూల్చి వేసిన అధికారులు సైడ్ కాలువల నిర్మాణం కాని రోడ్డు మరమ్మత్తులకాని



చేయలేదని వ్యాపారస్తులు, ఇంటి యాజమానులే స్వంతంగా చేసుకున్నామన్నారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారటంతో విషయం తెలుసుకున్న ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావులు ఆప్రాంతానికి చేరుకున్నారు. వ్యాపారస్తులతో మాట్లాడారు. రోడ్డు పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ కాలువ దాటి వ్యాపారాలు నిర్వహించవద్దని, కాలువ దాటి వేసిన పరదాలు తొలగించాలని ఆదేశించారు. తొలగించకుంటే చట్టప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

## ఏసిపి ఎన్ వెంకటేష్

**సత్తుపల్లి విజయ న్యూస్**
తల్లిదండ్రులను మించిన దైవం లేదనీ, ఆ తరువాతి స్థానం గురువులదేనని ఏ.సి.పి ఎన్. వెంకటేష్ అన్నారు. సత్తుపల్లి నుంచి పాల్వంచకు బదిలీ అయిన ఏ.సి.పి వెంకటేష్ కు నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం టెక్నో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వీడ్కోల సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని, క్రీడలు మరిచిపోయి శారీరక శ్రమ లేక అనారోగ్యాల భారిన పడుతున్నారన్నారు. తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ, విద్యలో రాణించాలని, తద్వార కన్నవారికి, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటు అనేక ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, టెక్నాలజీ నీ జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. కరోనా మహమ్మారి విలయలతాండవం చేస్తున్న సమయంలో నవచైతన్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. సమాజానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థల అవసరం ఎంతైనా ఉందన్నారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె నరసింహ రెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ ఉత్తమ అధికారిగానే కాకుండా మానవతావాది గా, ప్రకృతి ప్రేమికునిగా, వానర రక్షకునిగా, ఆధ్యాత్మికునిగా తాను అందించిన సేవలను కొనియాడారు. కరోనా వంటి భయానక



పరిస్థితుల్లో ఇటువంటి అధికారి సేవలందించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. విద్యాభారతి కళాశాల ప్రిన్సిపల్ జి.వి లింగారెడ్డి మాట్లాడుతూ డైనమిక్ ఆఫీసర్ గా వెంకటేష్ అందించిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి కరస్పాండెంట్ నాగేశ్వరరావు, సంస్థ డైరెక్టర్లు గాదె నాగు, బొల్లిపోగు సురేష్, రాగం శ్రీను,చల్లారి క్రిష్ణయ్య, అధ్యాపకులు గొపినేని నరసింహారావు, గద్దల రాజ తదితరులు పాల్గొన్నారు.

# బడా బాబుల బిల్లులను పేద ప్రజలపై రుద్దుతున్న విద్యుత్ శాఖ.

మణుగూరు ఫిబ్రవరి 3( విజయం న్యూస్)
ఏ సిడి ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు శుక్రవారం శ్రామిక భవనంలో విలేకరులతో మాట్లాడుతూ పేదలపై సామాన్యులపై రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా విద్యుత్ భారాలను మోపడం సరైనది కాదని విమర్శించారు .నెలవారి బిల్లులలో ఏ సి డి చార్జీల పేరుతో బిల్లుల్లో వసూలు చేయడం దారుణమన్నారు , ప్రభుత్వం నష్టాల్లో ఉందన్న పేరుతో ప్రజలపై అధిక చార్జీలు వసూలు చేయడం సరైనది కాదన్నారు ,బిల్లులు కట్టని వారి మొండిబకాయల వారి ఆస్తులు జప్తు చేసుకోవాలి కానీ , రెగ్యులర్గా బిల్లులు కడుతున్న వారిపై ఇలా అమలు జరపడం దారుణం అన్నారు . అధికారులు ప్రజలపై ఆధారపడి చార్జీలు పెంచుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం దాని అధికారులు నిబంధన విరుద్ధంగా పాటించడం దారుణమన్నారు సిబ్బంది కొరత వలన 30 రోజుల రీడింగ్ తీయాల్సిన బిల్ కలెక్టర్ బిల్లును, 40 రోజులకు రీడింగ్ తీయడంతో ప్రజలపై రీడింగ్ పెరిగాయన్నారు స్లాబ్ రేటు మారిపోయి




అదనపు భారాలు పెరుగుతున్నాయన్నారు .ఇది ఒక రకమైన దోపిడీ జరుగుతుందన్నారు, ప్రజలు బిల్లులు కడుతూనే ఉన్నారని అన్నారు కానీ అసలు కట్టని వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని భర్తీ చేయాలని, ఉన్న సిబ్బందితో వెట్టీ చాకిరి చేస్తున్నారని ,ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేయడం ద్వారా రెగ్యులర్ పోస్టులు ఇవ్వడం ద్వారా ఈ నష్టం జరగకుండా చూసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు, శాసనసభ్యులకు విలాసవంతమైన కార్యాలయాలు నిర్మించారని ఈ భవనాలు నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు బిల్లులు చెల్లించిన దాఖలాలు లేవని ఆరోపించారు. పెండింగ్ బిల్లు చెల్లించేందుకు వారు కార్యాలయం విద్యుత్ నిలిపియాలని లేని ఎడల ఆస్తు లు జప్తు చేయాలని డిమాండ్ చేశారు .
పేదలు, సామాన్యులపై భారాలు వేయొద్దని డిమాండ్ చేశారు వ్యవసాయ కనెక్షన్లకు కోతల విధిస్తుందన్నారు రోజుకు మూడు గంటలకు మించి త్రీఫేస్ విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారని అన్నారు, బోరుబావులకు 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు . వేసంగి రైతులు కరెంటు సౌకర్యం లేక ఆందోళన చెందుతున్నారని అన్నారు ప్రతి ట్రాన్స్ఫారానికి స్విచ్ బోర్డును మార్చాలని డిమాండ్ చేశారు. ఒకపక్క వేసంగి మరోపక్క మిర్చి తోటలు తడి లేక ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పార్టీని బలో పేతం చేయాలి

## బండారు నరేష్ జిల్లా నాయకులు తల్లాడ మండల ప్రభారి.



**తల్లాడ ఫిబ్రవరి 04 విజయం న్యూస్:**
భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన పదాధికారుల సమావేశంలో జిల్లా నాయకులు మండల ప్రబారి బండారి నరేష్ పాల్గొని మార్గదర్శనం చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి 56 పోలింగ్ బూతులలో భాజపాను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని ప్రతి పోలింగ్ బూతులోనూ కమిటీలు వేయాలని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీని మరింత పటిష్టపరిచేందుకు ఈరోజు తల్లాడలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ మండల ప్రభారీగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తల్లాడ మండలానికి నియమించారని తెలిపారు, రాబోయే ఎన్నికల వరకు పార్టీ కమిటీని ప్రతి బూతు స్థాయిలో మరింత పటిష్ట పరిచి మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు, ఆ దిశలోనే మేము పయనిస్తున్నామని ప్రతి బూతును సందర్శించి ప్రజలను, యువతను,అభిమానులను కార్యకర్తలను నాయకులను కలసి పార్టీలో చేర్చుకొని పార్టీకి మరింత పటిష్ట పరిచే స్థితిలో పనిచేస్తున్నామని తెలిపారు,ఈ సందర్భంగా కొన్ని గ్రామాల నుండి పలువురు కార్యకర్తలు మేడి అశోక్ మల్లారం గ్రామంనుండి భాజపాలో చేరినారని తెలిపారు,ఈ మండలంలో రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పార్టీ మరింత పటిష్ట స్థితికి చేరుతుందని తెలిపారు,తల్లాడ మండలాన్ని కాషాయపు మయం చేయడమే మా లక్ష్యం అని తెలిపారు, ఆ దిశలోనే మా కార్యక్రమాలు మా కార్యరచన ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గాదే కృష్ణారావు, మండల దళిత మోర్చా అధ్యక్షులు గొల్లమండల నరేష్, నాయకులు రాయల రమేష్ మేడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రామ్మూర్తి నాయక్ పర్యటన



**ఏన్కూర్, ఫిబ్రవరి 3 (విజయం న్యూస్)**
మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్ పర్యటించారు. పైనంపల్లి తండా, తిమ్మారావుపేట గ్రామాల్లో పర్యటించి పలువురిని పరామర్శించారు. పైనంపల్లి తండాలో రైతు మత్తుకు చెందిన మిర్చి బస్తాలను దొంగలు దొంగలించారు. ఈ విషయం తెలుసుకున్న రామ్మూర్తి నాయక్ అక్కడికి వెళ్లి రైతును పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందించారు. రైతుకు న్యాయం జరగాలని పోలీసులు దొంగలను పట్టుకోవాలని కోరారు. అనంతరం తిమ్మారావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన షేక్ జానీ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, సర్పంచ్ హరి సింగ్, నరసింహారావు, రాజు నాయక్, లగుపతి, సైదులు, అయోధ్య, రాజేందర్, శ్రీను, చందూలాల్, ముత్తయ్య, బ్రహ్మం, భాస్కర్, సురేష్, వీరయ్య, జానీ, నరేష్, రవి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

